

# సత్యవాక్కు

## క్రైస్తవ మాస పత్రిక

THE WORD OF TRUTH

# మీకొక సదవకాశము !

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్యవాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 20 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 15/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA-533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రిసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియజేయడి. ఇది అత్యవుసరం !!

రాజన్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.O. Box 80, KAKINADA, A.P. 533 001

**Editor :** J.C. CHOATE

**Managing Editor :** JOSHUA GOOTAM

**Pleading for Restoration of First Century Christianity**

సంపుటి **11** ఆగస్టు **1990** సంచిక **1**


## సంపాదకీయము

### పునరుద్ధరణ కొనసాగించుదాం
### (Let us Continue Restoration)

మానవజాతి తడబడు ప్రవర్తన గలదని బైబిలు చరిత్ర మనకు బయలు పరచుచున్నది. దేవుడేర్పరచుకొనిన ప్రజలు నిరంతరం ఒడుదుడుకులు గలవారై యుండిరి. దైవమానవ సంబంధాలను విచ్ఛిన్నం చేయడానికి అపవాది ఎల్లవేళల ప్రయత్నించుచునే యుంటాడు. దైవ చిత్తానుసారంగా నడిచే విషయంలో సంఘము కూడ గురిని కోల్పోవుట జరిగింది. అందువలన క్రొత్తనిబంధన మాదిరి చొప్పున సంఘాన్ని పునద్ధరించవలసిన బాధ్యత నేటికిని మనకు అప్పగించబడి యున్నది. దేవుని మాదిరి కనుగుణంగా సంఘ నిర్మాణము కొనసాగించుటయే గాక, సంఘ రూపురేఖలు, ప్రవర్తన మొదలగునవి కూడ పవిత్రముగనే యుంచాలి. నేటి సంఘము క్రీస్తుయొక్క సంఘమని పరిగణింప బడాలంటే ఈ విషయాల్లో క్రొత్తనిబంధన సంఘముతో పోలియుండాలి (మత్త 16 : 18).

సంఘ నిర్మాణము (Organisation) లోను, రక్షణ సంకల్ప బోధన విధానములోను, సంఘూరాధన కృషి విషయంలోను మనలో కొందరు బైబిలు అధికారమును గూర్చిన పట్టును సడలించి వదులుగా యున్నట్లగుపడుచున్నారు. మనము మాటచేతగాని క్రియచేతగాని యేమి చేసినను సమస్తమును ఆయన పేరట, అంటే ఆయన అధికారము చొప్పున చేయాలి (కొలస్స 3:17). ఇవన్నీ ఆయన చిత్తం చొప్పున చేయడం అవసరం (మత్త 7:21). మనం ఆయన దృష్టిలో నమ్మకముగా యుండుటకు లేఖనముల ప్రకారం సమస్తము చేయడం అవసరం (లూకా 6 : 46).

పునరుద్ధరణ ఉద్యమంతో ఏకీభవించుచున్నామని చెప్పుకొనే కొందరు ఒక మూల సూత్రాన్ని ఎరిగినట్లులేరు. అది "ఎచట బైబిల్ పల్కుచుండు నచట నేను పల్కుచుందు, ఎచట బైబిల్ మౌనియగునో యచట నేను మౌని యగుదు" ననునది (1 పేతురు 4 : 11). క్రీస్తు సంఘస్థులమనియే చెప్పుకొనుచు మతశాఖలతో చేతులు కలిపేవారు అన్ని విషయాల్లో దేవుని అధికారానికి లోబడాలి. పునరుద్ధరణ ఉత్సాహాన్ని వారు తిరిగి పుంజుకొనాలి. సంఘము ఆయన సంఘము కావాలంటే ప్రభువు మాదిరిచొప్పున నిర్మించబడాలి.

అయితే సంఘ రూపురేఖలు లేక లక్షణము (character) సంగతి యేమిటి? సంఘము దాని నిర్మాణము విషయంలో బైబిలు ననుసరించుచున్నను అది క్రీస్తు సంఘము కాకపోయే ప్రమాదమున్నది. సంఘము బాహ్యంగా ప్రభువు సంఘమువలె యున్నను దాని ప్రజలు, లేక స్థానిక సంఘ సభ్యుల జీవిత విధానము వలన దాని దీపస్థంభము దానినుండి తీసివేయబడవచ్చును (ప్రక 2:5; 3 : 16). ఏదైనా సంఘము దాని నిర్మాణ విషయంలో ప్రభువు ఇచ్చిన మాదిరి ననుసరింపకపోతే ఎట్లు ఆయన నోటినుండి ఉమ్మివేయబడునో అట్లే నిర్మాణములో వాక్యప్రకారముండి ప్రవర్తనలో లోపములు గల సంఘము ఉమ్మివేయబడును.

ప్రాథమిక సూత్రములను వక్కాణించుట అవసరమే. వాటిని మనం మరచిపోరాదు, నిర్లక్ష్యం చేయరాదు. అయితే సంఘము మూలసూత్రములను మించి మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క జ్ఞానములోను కృపలోను అభివృద్ధి పొందాలి (హెబ్రీ 6 : 1, 2; 2 పేతురు 3 : 18). సంఘములో బూతులాడువారు, ఒట్టు పెట్టుకొనేవారు, అన్యాయపు సిరి నాశించేవారు, త్రాగుబోతులు, కట్నములు కానుకలకై పెండ్లియాడేవారు, పెండ్లికిచ్చేవారు, పిసినారులు, ఆరాధనలకు గైరుహాజరయ్యేవారు, మొదలగు వారుంటే ఆ సంఘము దేవుని కొలబద్దకు సరిపోదు. ఏలయనగా "పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెనుగాని అపవిత్రులుగా యుండుటకు పిలువలేదు" (1 థెస్స 4 : 7). ఇది నా సంఘము, నా వధువు అని ప్రభువు చెప్పుకొనే సంఘము, దాని సభ్యులు గొర్రెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపు చేసికొన్నవారు (ప్రకటన 7 : 14). ప్రభువుసంఘము ఆయనను ప్రేమిస్తు ఈ లోక ప్రేమను జయించినట్టిది (1 యోహా 2 : 15, 16).

ప్రభువు సంఘాన్ని దాని ఆదిమ పవిత్రతకు పునరుద్ధరించే కృషి ఇంకా కొనసాగించబడాలి. ప్రభువు వచ్చేవరకు, అపవాది లయము చేయబడే వరకు ఈ కృషిలో ముందుకు సాగుదాం.

---

## సూచక క్రియలయొక్క ప్రయోజనమేమి ?

## ( What was the Purpose of Miracles? )

— గయ్. వి. కేస్కీ

నేటి క్రైస్తవలోకంలో రోగులను స్వస్థపరచుట, భాషలు మాటలాడుట మరియు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా అద్భుత కార్యాలు

జరుగుచున్నవని చెప్పబడుచున్నది. అద్భుతాలు జరుగుచున్నవని బోధించే గుంపుల మధ్య ఏకాభిప్రాయములేదు. వారి బోధలు ఒక దానికొకటి విరుద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ దేవుని శక్తి ద్వారా అద్భుత కార్యాలు జరిగించుచున్నామని నిరూపించలేని ఋజువులను చూపించుచున్నారు. అద్భుతాలు జరిగించుచున్నామని చెప్పే ఒక సమూహపు వారు చెప్పే సంగతులు బోధలు మరొక సమూహపు వారి బోధలతో పోల్చిచూస్తే ఏకత్వము కనిపించదు. వీరు చెప్పే భిన్నమైన విషయాలు దేవుడు నమ్మదగినవాడు కాదని, అల్లరికి కర్త అనేభావన కలిగించుచున్నారు. ఆయన అట్టివాడు కాదని మనకు తెలియును.

## అద్భుతాలు చేయుశక్తి ఎవరు కలిగియుండిరి ?

**1. యేసు :** భూమిపై ప్రభువు బోధించే సమయంలో ఆయన అద్భుత కార్యములను జరిగించెను. "ఈ మనుష్యుడు అనేకమైన సూచక క్రియలు చేయుచున్నాడే" (యోహా 11 : 47). "గలిలయలోని కానాలో యేసు మొదటి సూచక క్రియనుచేసి తన మహిమను బయలు పరచెను" (యోహా 2:11). ఆయన గుడ్డివాని కన్నులు తెరవ జేసెను (మత్త 9 : 27). చెవుడుగల నత్తివాని చెవులు తెరవబడి వాడు తేటగా మాటలాడెను (మార్కు 7 : 32-35). కుంటివాడు ఎగిరి లేడివలె గంతులు వేయునట్లుగాను, చనిపోయిన వారిని సజీవులనుగాను చేసెను (మత్త 11:5; యోహా 11 : 43, 44). వ్యాధిగ్రస్తులపై ఆయన తన దయను చూపించెను. ఈ సూచక క్రియలు చేయుటకు ప్రధాన కారణమేదనగా ఆయన దేవుని కుమారుడైన క్రీస్తు అని నిరూపించుటకు వాటిని చేసెను. "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను. అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని, యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను" (యోహా 20:30, 31).

**2. అపొస్తలులు :** ప్రభువు అపొస్తలులకు అద్భుతములు చేయు శక్తిని వాగ్దానము చేసియుండెను. "పరలోక రాజ్యము సమీపించి యున్నదని ప్రకటించుడి. రోగులను స్వస్థపరచుడి. చనిపోయిన వారిని లేపుడి. కుష్ఠ రోగులను శుద్ధులనుగా చేయుడి. దయ్యములను వెళ్ళగొట్టుడి" (మత్త 10 : 7, 8). ఈ శక్తిని వారికిచ్చి వారిని ఆదరించెను. "ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపుచున్నాను. మీరు పైనుండి శక్తి పొందునంతవరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను." (లూకా 24 : 49). "ఆయన వారిని కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను. మీరు యెరూషలేమునుండి వెళ్ళక నావలన వినిన తండ్రి యొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి ... అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేములోను యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను" (అపొ. కా. 1 : 4, 8). క్రీస్తు మృతులలోనుండి పునరుత్థానుడైన అనంతరము పెంతెకోస్తు దినాన అద్భుత క్రియలు జరిగించునట్లును, వారికి తెలియని భాషలు మాటలాడునట్లు పరిశుద్ధాత్మ అపొస్తలుల మీదికి పంపబడెను (అపొ.కా. 2:1-11). అపొస్తలుల కార్యములు గ్రంథమును చదివి పరిశీలించినప్పుడు అపొస్తలులు ఆయనకు సాక్షులుగా నుండుటకును, ఆయన వ్యక్తిగత ప్రతినిధులుగా అనేక అద్భుత కార్యాలను జరిగించుటకు శక్తి పొందినవారిగా వారిని ప్రత్యేక పరచుకొనినట్లు గ్రహించ గలము. పౌలు కొరింథీయులకు యిట్లు చెప్పెను. "సూచన క్రియలను, అద్భుతములను మహత్కార్యములను చేయుటవలన అపొస్తలుని యొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనుపరచబడెను" (2 కొరింథీ 12 : 12). "ప్రజల మధ్య అనేకమైన

సూచక క్రియలును మహాత్కార్యములును అపొస్తలులచేత చేయబడు చుండెను" (అ. కా. 5 : 12).

**అపొస్తలులు చేతులుంచినవారు:** ఆదిమ శతాబ్దములో సంఘములో కొందరు "అపొస్తలులు చేతులుంచుటవలన" అద్భుతములు చేయుశక్తిని పొందిరి. అపొస్తలులు ఆత్మతోను, జ్ఞానముతోను నిండు కొనియుంచి పేరు పొందిన యేడుగురు మనుష్యులను యెరూషలేములో నున్న సంఘములో ప్రత్యేక పని నిమిత్తము నియమించిరి. చిన్న చూపు చూడబడిన విధవరాండ్రకు ఆహారము వస్త్రములు పంచిపెట్టు నట్లు వీరిని నియమించిరి (అ. కా. 6:1-6). "వారిని అపొస్తలులయొద్ద నిలువబెట్టిరి. వీరు ప్రార్థన చేసి వారిమీద చేతులుంచిరి". వీరిలో ఒకడైన ఫిలిప్పు సమరయ పట్టణములో సువార్తను బోధించుచు సూచక క్రియలను జరిగించెను (అపొ. కా. 8:6). "జనసమూహములు విని ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు యేకమనస్సుతో లక్ష్యముంచగా...". అద్భుతములు చేయు శక్తి యితరులకిచ్చుటకు ఫిలిప్పుకు శక్తి లేదు. ఈ శక్తి అపొస్తలులకు మాత్రమే కలదు. అపొస్తలులు (పేతురు, యోహాను) సమరయకు వచ్చి వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి. అపొస్తలులు చేతులుంచుట వలన పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెనని సీమోను చూచి..." (అ.కా. 8:17, 18), క్రొత్తనిబంధనలో అనేకచోట్ల అపొస్తలులు, మాత్రమే అద్భుతములు చేయు శక్తిని వేరొకరి కియ్యగల వారిగా చదువగలము. పౌలు ఎఫెస్సునకు వచ్చినప్పుడు యోహాను బాప్తిస్మము ప్రకారము బాప్తిస్మము పొందినవారిని చూచెను. వారికి యేసునుగూర్చి, పరిశుద్ధాత్మనుగూర్చి అతడు బోధించినప్పుడు వారు వెంటనే క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. "తరువాత పౌలు వారిమీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారిమీదకు వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించుటకును

మొదలుపెట్టిరి" (అ.కా. 19 : 1-6). రోమాలోనున్న సంఘమునకు అతడు ఈ మాటలు వ్రాసెను. "ఆత్మసంబంధమైన కృపావర మేదైనను మీకిచ్చుటకు మిమ్మును చూడవలెనని మిగుల అపేక్షించుచున్నాను" (రోమా 1 : 11). "ఆ హేతువుచేత నా హస్త నిక్షేపణము వలన నీకు కలిగిన దేవుని కృపావరము ప్రజ్వలింప చేయవలెనని నీకు జ్ఞాపకము చేయుచున్నాను" (2 తిమోతి 1 : 6).

పరిశుద్ధాత్మ అద్భుత వరములు ఆదిమ సంఘములోనున్న క్రైస్తవు లందరు పొందలేదు. ఈ పాఠాన్ని కొరింథులోనున్న సంఘానికి పౌలు వివరించాడు. "అందరు అపొస్తలులా? అందరు ప్రవక్తలా? అందరు అద్భుతములు చేయువారా? అందరు స్వస్థపరచు కృపావరములు గలవారా?". సంఘములో అందరు అద్భుతములు చేయగలవారు కాదని అపొస్తలులు చేతులుంచినవారే అని ఈ ప్రశ్నకు జవాబు.

## అద్భుతములయొక్క ప్రయోజనము

1. సత్యము బయలుపరచుటకు అద్భుతములు సహకారిగా నుండెను.

"ఆదరణకర్త అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును" (యోహా 14:26). క్రీస్తు తండ్రియొద్దకు వెళ్ళేముందు అపొస్తలులు భూదిగంతముల వరకు సువార్తను బోధించుటకు తగిన ఆదరణ వారికి అవసరమని గుర్తించెను. అందుచేత పరిశుద్ధాత్మయొక్క కొలతగల శక్తిని వారికి వాగ్దానము చేసెను. పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించుననే ఆదరణను వారికి కలుగజేసెను. ఆయన వారితో నున్నప్పుడు సమస్తము మీకు జ్ఞాపకము చేయునని వారికి చెప్పెను. అద్భుతశక్తి లేకుండ వారు జరిగించలేదు. యేసు వారికి ఏమి మాటలాడవలెనో దానిని గూర్చి దైవసంబంధమైన ఆదరణను కలుగజేసెను. "మీరు ఏలాగు ఏమి ఉత్తరమిచ్చుదమా

ఏమి మాటలాడుదుమా అని చింతింపకుడి. మీరేమి చెప్పవలసినదియు పరిశుద్ధాత్మ ఆ గడియలోనే మీకు నేర్పునని" (లూకా. 12:11, 12). ఆయన పరలోకమునకు కొనిపోబడిన తరువాత పరిశుద్ధాత్మ సహాయము మీకనుగ్రహింపబడునని వారికి బోధించెను. "ఆయన అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యము లోనికి నడిపించును" (యోహా 16:13). ఈ వచన భాగాలద్వారా పరిశుద్ధాత్మ వారికి 1. సమస్తమును బోధించును. 2. యేసు బోధించిన సంగతులు వారికి జ్ఞాపకము చేయును. 3. సర్వసత్యములోనికి వారిని నడిపించును.

తరువాత ఈ అంశముపై పౌలు కొరింథీయులతో మాట్లాడుచూ ఈ మాటలు చెప్పెను. "దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము. ఈ జ్ఞానము మరుగైయుండెను" (1 కొరింథీ 2:7). 10వ వచనములో "మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచియున్నాడు" అని చెప్పుచూ తన మాటలను కొనసాగించెను. అదే యేసు చేసిన వాగ్దానము. సువార్త యేసు ఆజ్ఞాపించిన రీతిగా పరిశుద్ధాత్మ ద్వారా అపొస్తలులు బోధించునట్లు బయలుపరచబడెను. వారు ఏ పొరపాటు లేకుండ బోధించిరి. ఎఫెస్సులో నున్న క్రైస్తవులకి క్రీస్తులోనున్న మహాదైశ్వర్యాన్ని గూర్చి చెప్పెను. "ఈ మర్మమిప్పుడు ఆత్మమూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడి యున్నట్టుగా పూర్వకాలమందు మనుష్యులకు తెలియపరచబడలేదు. ఈ మర్మమేదనగా అన్యజనులు సువార్తవలన క్రీస్తు యేసునందు యూదులతో పాటు సమాన వారసులును, ఒక శరీరమందలి సాటి అవయవములును వాగ్దానములో పాలివారలునై యున్నారనునదియే" (ఎఫె 3:5, 6). ప్రభువుద్వారా అనుగ్రహింపబడిన వాక్యమును అపొస్తలులు ప్రకటించిరి. "ఆ హేతువుచేతను, మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మా వలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్యమని యెంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని

అంగీకరించితిరి" (1 థెస్స 2:13). అపొస్తలులకు ఈ సత్యము పరిశుద్ధాత్మ బయలుపరచినట్లు మరొక వాక్యభాగాన్ని చదవండి. "పరలోకమునుండి పంపబడిన పరిశుద్ధాత్మ వలన మీకు సువార్త ప్రకటించిన వారి ద్వారా మీకిప్పుడు తెలుపబడిన యీసంగతుల విషయమై, తమకొరకు కాదుగాని మీకొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలు పరచబడెను" (1 పేతు 1:12).

## సత్యమును స్థిరపరచుటకొరకు సూచక క్రియలు జరిగెను.

గొప్ప ఆజ్ఞ యిచ్చి యేసు అపొస్తలులను పంపెను. "వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి, వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియలవలన వాక్యమును స్థిరపరచుచుండెను" (మార్కు 16:20). ఆ సమయములో క్రొత్త నిబంధన వ్రాయబడలేదని మన కర్థమగును. వారు బోధించిన సువార్త సందేశము స్థిరపరచబడుటకు సూచక క్రియలు వారికి సహకారిగా నుండెను. వారు క్రీస్తును ప్రకటించినప్పుడు వారి దైవిక సంబంధమైన అధికారమునకు సూచక క్రియలు ఋజువుగా సహకరించెను. హెబ్రీ గ్రంథకర్త గొప్ప రక్షణను గూర్చి వ్రాయుచు "ఎందుకనగా దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడినందున ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొంది యుండగా ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై దేవుడు తన చిత్తానుసారముగా సూచక క్రియలచేతను మహాత్కార్యములచేతను, నానా విధములైన అద్భుతములచేతను వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుట చేతను వారితో కూడ సాక్ష్యమిచ్చుచుండగా వినిన వారిచేత మనకు దృఢపరచబడెను" (హెబ్రీ 2:2-4). సత్యము స్థిరపరచబడునట్లు యివి నిజమైన మానవాతీతమైన ఋజువులుగా నున్నవి. దైవావేశము వలన

కలిగిన సత్యము వ్రాయబడి ప్రభువుచేత ప్రత్యేకింపబడిన వారి ద్వారా పొందుపరచబడెను (Recorded). బయలు పరచబడి, స్థిర పరచబడిన సత్యము యెడల నీవు నేను ఆసక్తి కలిగియుండవలసి యున్నది (యోహా 20 : 30-31, 2 తిమో 3 : 16, 17). అద్భుతశక్తి ద్వారా సత్యము బయలు పరచబడి, స్థిరపరచబడిన తరువాత ఆ శక్తి యొక్క అవసరం మరలరాదు. పరిశుద్ధాత్మ ద్వారా సత్యము అపొస్తలులకు బయలుపరచ బడినదని యేసు చెప్పెను. సత్యమును గూర్చిన మరో బయలుపాటు అసంభవము. అపొస్తలులు ప్రకటించిన సత్యము ఒక మానవుడు తిరిగి ఋజువు చేయనవసరము లేదు. అది బోధింపబడాలి. అది రెండువేల సంవత్సరాల క్రితమే ఋజువుచేయ బడెను.

## సూచక క్రియలు కొనసాగాలా ?

పౌలు కొరింథీయులతో మాట్లాడిన ఈ అంశమును గూర్చిన సమాచారమును వినండి (1 కొరింథి 13 : 8-10). "ప్రేమ శాశ్వత కాలముండును. ప్రవచనములైనను నిరర్థకములగును; భాషలైనను నిలిచి పోవును; జ్ఞానమైనను నిరర్థకమగును. మనము కొంతమట్టుకు ఎరుగుదము. కొంతమట్టుకు ప్రవచించుచున్నాము. గాని పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణము కానిది నిరర్థకమగును." పరిశుద్ధాత్మ ద్వారా దేవుని చిత్తము కొంతకాలములో క్రమక్రమముగ బయలు పరచబడింది. ఒకేసారి అపొస్తలులకు బయలు పరచబడలేదు. ప్రవచనములు, ఇతర భాషలు, గొప్పజ్ఞానము ఇత్యాది అద్భుత క్రియలద్వారా సువార్త బయలు పరచబడి స్థిరపరచబడెను. సువార్త క్రమము సంపూర్ణముగా బయలు పరచబడి అద్భుతములు నిలిచిపోవుటకు కారణమయ్యెను.

"పూర్ణమైనది" అనుపదం దేవుని చిత్తమును గూర్చి పౌలు చెప్పలేదు గాని "పూర్ణుడైన" యేసుక్రీస్తు రెండవ రాకడ అని తమ

అభ్యంతరాన్ని కొందరు తెలియజేయుచున్నారు. యిదికాదు. "పూర్ణమైనది వచ్చినప్పుడు" When the Perfect is come అని చెప్పుటలో పౌలు స్త్రీలింగము లేక పులింగము కాని (Neuter Gender) మాటను ఉపయోగించెను.

యేసుక్రీస్తు పులింగము (masculine) హెబ్రీ 10:9-10 లో దేవుని చిత్తమును గూర్చి చెప్పుచూ ఆత్మావేశముతో లేఖకుడు స్త్రీలింగము లేక పులింగము కాని మాటను ఉపయోగించెను. "ఆ రెండవ దానిని స్థిరపరచుటకు మొదట దానిని కొట్టివేయుచున్నాడు. ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము". "పూర్ణమైనది" అను పదం సంపూర్ణతకు తీసుకొని వచ్చుట సంపూర్ణముగా జరుగుట, పూర్తిస్థాయికి వచ్చుట, సంపూర్ణము, పూర్తిగా, అనే అర్థం కలిగి "కొంత" లేక "ఒక భాగం" అనే పదాలకు వ్యతిరేకపదమైయున్నది. 1 కొరింథీ 13 : 10 (Analytical Greek Lexicon). మానవునికి దేవుని సంకల్పము బయలుపరచబడిన తరువాత అది "సంపూర్ణముగా, పూర్తిగా" బయలుపరచబడినప్పుడు అద్భుతముల యొక్క అవసరమేమి? అవి వాటి ప్రయోజనము నిమిత్తమై జరిగి "నిలిచిపోయెను". స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమమును నేడు మనము కలిగియున్నాము (యాకోబు 1:25).

యేసు ఆరోహణుడైన తరువాత మానవులకు వరముల నిచ్చెను. ఈ అద్భుత వరములు దేవుని చిత్తము స్థిరపరచబడునట్లును అపొస్తలులకు, ప్రవక్తలకు, సువార్తికులకు, కాపరులకు, బోధకులకు పంచిపెట్టబడెను. దీనికి కారణ మేమనగా "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకు మనమందరము విశ్వాస విషయములో ఏకత్వము పొంది..." ఎఫెసీ 4:8, 11-13. విశ్వాసమే సువార్త క్రమము. యూదా ఇట్లు చెప్పుచున్నాడు. "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ (యూదా 3) "The faith once

for all delivered to the Saints". యిది పూర్తియగువరకు సూచకక్రియలు జరిగెను. దానియొక్క బయలుపాటు సంపూర్ణమైన పిమ్మట స్థిరపరచబడిన తరువాత సహకరించిన సూచకక్రియలు నిలిచి పోయెను. ఈ బయలుపాటు క్రీ॥శ 96లో పూర్తి అయ్యెను. అప్పుడే యోహాను తన ఆఖరి పత్రికను పూర్తిచేసెను. ఆ తరువాత ఈ సూచకక్రియల అవసరం లేదు. దేవుని వాక్యం మన మధ్యనున్నది. యిది పరిశుద్ధాత్మద్వారా అపొస్తలులకు బయలుపరచబడిన సర్వ సత్యము. మనం జరిగించవలసిన, నమ్మవలసిన విషయాలకు యిదే మూలము.

## క్రొత్త సత్యమేదీ లేదు

అపొస్తలులు బోధించిన సువార్తను ఎవరూ మార్చకూడదు. కలిపి, తీసివేసి పాడుచేయకూడదు (గలతి 1:6-9). ఇట్లు చేయువాడు క్రీస్తు బోధయందు నిలిచియుండలేదు. వాడు ఆయనవాడు కాదు (2 యోహా 9). మనము దైవోక్తులను దైవోక్తులుగా మాటలాడవలెనని హెచ్చరింపబడియున్నాము (1 పేతురు 4:11). యేసుక్రీస్తు జీవమునకు, భక్తికి కావలసిన విషయాలను మనకిచ్చెను (2 పేతురు 1:3). మనము ప్రతి మంచి కార్యాన్ని జరిగించుటకు లేఖనాలు మన అవసరాల్ని తీర్చ గలిగేవిగా ఉన్నాయి (2 తిమో 3 : 16-17). దేవుని వాక్యమునకు ఏదైన కలుపుటగాని తీసివేయుటగాని ప్రమాదమే కాక నశించుటకు మార్గమై యున్నది (ప్రక 22:18, 19). క్రొత్తనింబంధన వ్రాయబడి ముగించబడిన అనంతరం ఈ రెండువేల సంవత్సరాలలోను క్రొత్తగా బయలు పరచబడిన విషయమేదీ లేదు. అదనంగా లేక అభివృద్ధిని కలిగించే బయలుపాటు అనే ప్రసక్తే లేదు. పరిశుద్ధాత్మ అపొస్తలులకు సర్వసత్యాన్ని బయలుపరచెను. బయలుపరచబడి స్థిరపరచబడిన సత్యము క్రొత్తనిబంధనలో మన మధ్యనున్నది. అది సంపూర్ణమైన దేవుని చిత్తము (రోమా 12:1, 2).

—o—

# క్రీస్తు సంఘారాధన

## (The Worship of the Church of Christ)

మానవుడు ఎల్లప్పుడు ఆరాధించాలని, ఆరాధింపబడాలని కోరుకొంటాడు. నిద్ర, ఆహారాలవలె ఆరాధనకూడ, మానవుని సహజగుణం. మన విధానానికి, మనం ఆరాధించే మూర్తికిని-మన భావాలకు మనం అర్థం చేసికొనవలసిన దానికి తేడా ఉండవచ్చును. మనం ఆరాధించుట మాత్రమే కాదు, సరయిన ఆత్మతోను అవగాహనతోను ఆరాధించవలసి యున్నది. సర్వశక్తిమంతుడైన దేవుడే మనం ఆరాధించవలసిన మూర్తి. ఆయన ఆత్మ గనుక మనము ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను (యోహా 4:24). దీనిని బట్టి ఆరాధనలన్నియు సత్యారాధనలు కావు.

క్రీస్తు సంఘముల ఆరాధన సూక్ష్మమైనది. ఎందుకనగా క్రొత్త నిబంధన అధికారముపై అది పూర్తిగా ఆధారపడియున్నది. దేవుని సంకల్పానికి మానవుల ఆలోచనాక్రమాన్ని బట్టి వినోదము కొరకు దానికి ఏదీ కలుపకూడదు. ఆరాధన క్రమముగాను మర్యాదగాను జరుగునట్లు దానియందు పాల్గొనవలెను (1 కొరింథీ 14 : 40). ఆరాధనలో జరిగే ప్రతి అంశాన్ని గూర్చి ఆరాధనను నడిపించేవారు దానియొక్క సమాచారము తెలియజేయుదురు. ప్రభురాత్రి భోజనము, కానుకలు, పాటలు పాడుట, వాక్య ప్రకటన, ప్రార్థన యివి ఆరాధనలోని అంశాలు.

## ప్రభురాత్రి భోజనము

యేసు అపొస్తలులను సర్వలోకమునకు వెళ్లి బోధించి సువార్తకు విధేయులు కాగోరువారికి తండ్రియొక్కయు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి బాప్తిస్మమిచ్చుచు ఆయన బోధించిన సంగతులు గైకొనవలెనని బోధించుటకై వారిని పంపెను.

(మత్త28:19-20). అందుచేత అపొస్తలులు 1 కొరింథీ 11:23లో వ్రాయబడిన ఆయన ఆజ్ఞలకు విధేయులయ్యారు. "నేను మీకు అప్పగించిన దానిని ప్రభువవలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దానిని విరచి - యిది మీకొరకైన నా శరీరము. నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని - యీపాత్ర నా రక్తమువలననైన క్రొత్త నిబంధన. మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను". ఇది క్రీస్తు ఆయనను జ్ఞాపకము చేసికొనునట్లు నియమించిన విందు మాత్రమే. అ॥కా. 20 : 7 ఆదివారమున రొట్టె విరిచినట్లు చెప్పుచున్నదే గాని నెలకొకసారిగాని, మూడునెలలకొకసారి గాని, ఈస్టరుకు 40 దినాల ముందున్న సమయము (Lent) లో గాని లేదా పూజనీయుడు (Reverend) వారి మధ్యనున్నప్పుడుగాని జరిగించినట్లు వ్రాయబడలేదు. మనము పులియని రొట్టెను, ద్రాక్షారసమును తీసుకొనుచున్న సమయంలో సిలువ సంఘటనలపై మన మనస్సును కేంద్రీకరించాలి. ఇందు మనము క్రీస్తుతో పాలు పుచ్చుకొనుచున్నాము (1 కొరింథీ 10 : 16) సమాజములోనున్న ప్రతి వ్యక్తిగత క్రైస్తవుడు యోగ్యముగా ఆచరించుచున్నాడో లేదో తన్ను తాను పరీక్షించుకొనవలెను (1 కొరింథీ 11 : 27-29).

## దాతృత్వము (యిచ్చుట)

ప్రభువు పని నిమిత్తము ఇచ్చుట ఆరాధనలో మరో అంశము. దీనిద్వారా సువార్త అనేక ప్రాంతాలకు వ్యాపిస్తుంది. సంఘము ఒక ఆరాధనా స్థలాన్ని ఏర్పరచుకొనుటకు లేదా పేదలకు సహాకరించుటకు వీలగును. దీని ద్వారా ప్రభువు యెడల దేవుని బిడ్డకు గలప్రేమ ప్రత్యక్ష పరచబడుతుంది. మన యెడల ఆయనకు గల ప్రేమ ఆయన

యిచ్చిన దానినిబట్టి ప్రత్యక్ష పరచబడింది (యోహా 3:16) ప్రభువు పనిలో మనం సహకరించవలసి యున్నది. 1 కొరింథీ 16 : 2 ఆదివారమున మనం యివ్వవలసియున్నదని బోధించుచున్నది. బైబిలు ఆజ్ఞాపించిన దినమది. ఇంత అనిగాక మనము వర్ధిల్లిన కొలది ఆదివారమున ఇవ్వవలెను. దశమ భాగము నివ్వవలెనని అపొస్తలులు ఎక్కడా చెప్పలేదు. చాలా మంది దశమ భాగముకంటె ఎక్కువ అర్పించిరి. వర్ధిల్లిన కొలది, ఒకడు హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇవ్వవలెను (2 కొరింథీ 9 : 7).

ఆదిమ సంఘము ఎక్కడా పురుషునికి 20 రూ॥లు స్త్రీకి 10 రూ॥లు మొదటి ఆదివారమున యిచ్చే నెల చందా నిర్ణయించలేదు. విందులు, వ్యవసాయం, టిక్కెట్ల పంపకము, సిలువను ముద్దు పెట్టుకొనుటకు చందా, నూతన సంవత్సర చందా వంటి విధానాల ద్వారా సంఘానికవసరమైన ధనాన్ని ఆదిమ సంఘము సమకూర్చుకొనినట్లు మనము చదువలేదు. అపొస్తలుల కాలములో యిట్టి కార్యములు లేవు. కొన్ని సంఘాలలో కానుకలు సమర్పించుటకే గాని ప్రభురాత్రి భోజనంలో పాలు పొందడానికి ఏదో పాపము చేసారన్న నెపంతో కొందరిని అనుమతించుటలేదు. ఈ పాస్టర్ల దృష్టిలో ప్రభురాత్రి భోజనములో పాలు పొందుటకు లేదా వేదికపై నిలువబడుటకు నీకు యోగ్యత లేకపోయినప్పుడు నీవు యిచ్చే డబ్బుతో దేవుని సంతోషపరచగలవా ? లేదు !

## పాటలు పాడుట

క్రీస్తు సంఘము ఆదిమ సంఘము పాడిన విధంగా పాటలు పాడుట నీవు గమనించగలవు. క్రొత్తనిబంధనను నీవు జాగ్రత్తగా చదివితే ఆదిమ సంఘము పాటలు పాడినప్పుడు వాయిద్యములు కలిగి యుండలేదు. పాటల యొక్క ప్రయోజనాన్ని పౌలు ఎఫెస్సీ సంఘానికి

వివరిస్తూ స్తుతించుటకు, బోధించుటకు, ఒకరి నొకరు హెచ్చరించు కొనుటకొరకు పాటలు పాడవలెనని చెప్పెను (ఎఫెసీ 5:19, కొలస్స 3 : 16). నేడు మనుష్యులు 150వ కీర్తనలో బోధింపబడిన విధంగా ఆరాధనలో వాయిద్యాలన్నియు ప్రవేశ పెట్టారు. క్రొత్తనిబంధన ఆరాధనలో వాయిద్యాలు ఉపయోగించుట అనుమతింపబడలేదు. క్రైస్తవులు పాతనిబంధన క్రింద పరిపాలింపబడుటలేదు (హెబ్రీ 1 : 1-2). క్రీస్తు సంఘములు పాటలు పాడుటకు వాయిద్యములతో పాటలు పాడే గుంపులనుగాని వినోద పరిచే ఉద్రేకపూరితమైన యాంత్రిక సంగీతాన్ని గాని (Mood Music) కలిగియుండలేదు. మన గాత్ర సంగీతము ఆత్మీయమైనది, ఆహ్లాద కరమైనది.

## వాక్యోపదేశము

దేవుని వాక్యాన్ని పఠించి క్రీస్తు బోధయందు నిలిచియుండవలె నని (2 యోహా 9), సువార్తను ప్రకటించవలెనని (1 తిమో 4:16), క్రైస్తవులు కోరబడుచున్నారు. ఈ క్రింది వచనభాగాలు వాక్యోప దేశము ప్రాముఖ్యమైనదని సంఘముయొక్క ఆరాధనలో వాక్యోప దేశము జరిగించినట్లు మనకు తెలియజేస్తున్నాయి (అ.కా. 20 : 7; 1 కొరింథీ 14 : 23-26; రోమా 1 : 15). వాక్యోపదేశము యొక్క ప్రయోజనమేమనగా ప్రజలు రక్షింపబడగలుగునట్లు వారికి ఆత్మ సంబంధమైన హెచ్చరిక చేయుటయే (2 తిమో 4 : 1-4). స్త్రీలు బహిరంగముగా వాక్యోపదేశము చేయక మౌనముగానుండి సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెనని లేఖనములు బోధించుచున్నవి (1తిమో 2 : 11-12). స్త్రీలు పిల్లలకు తోటి స్త్రీలకు బోధించవలెను (తీతు 2 : 3-5). పురుషులకు కూడ ప్రత్యేక సందర్భాలలో బోధించినట్లు వ్రాయబడి యున్నది (అ.కా. 18:26). దేవుని బిడ్డ సిగ్గుపడక సత్య వాక్యమును చదివి సరిగా విభజింపవలసి యున్నది (2 తిమో 2:15).

# ప్రార్థన

ప్రార్థన ద్వారా క్రైస్తవుడు దేవునితో మాటలాడుచున్నాడు. నా పేరట మీ రేమి అడిగినను మీ కనుగ్రహింపబడునని క్రీస్తు చెప్పెను (యోహా 16 : 23). ప్రతి స్థలమందును మనము ప్రార్థించవలెనని ఆజ్ఞాపింపబడియున్నాము (1 తిమో 2 : 8). అపొస్తలులు ప్రతి స్థలమందును, ప్రతి స్థితిలోను ప్రార్థన చేసిరి (అ. కా. 12 : 5, 16 : 25; రోమా 8:26; 1 థెస్స 5:17). ఆరాధన జరిగే సమయంలో ఒకానొక సోదరుడు యిప్పుడు మనలను ప్రార్థనలో నడిపించునని ప్రకటిస్తాము. ప్రతివారు తన ప్రార్థనను పెద్ద స్వరముతో చేయరు, గాని ప్రార్థనలో మనలను నడిపించే సోదరుని ప్రార్థనతో మనం కలసి మౌనముగా ఏకీభవించి వెంబడింపవలెను. ఈలాగు చేయుటవలన మన ఆరాధన క్రమముగాను మర్యాదగాను ఉండును. అంతేగాక "క్రీస్తు, యేసు, దేవుడు, నా దేవుడు, అతన్ని స్వస్థపరచుము, ఆయనకు స్తోత్రము, నా దేవా దిగిరమ్ము". యిట్టి మాటలు గట్టిగా పలకడం వలన కలవరం కలుగవచ్చును. పురుషులద్వారానే బహిరంగ ప్రార్థనలు నిర్వహించబడాలి. మన విజ్ఞాపనములతో దేవునియొద్దకు వెళ్లినప్పుడు క్రీస్తు యేసు మన పక్షముగా వాదించుటకు సిద్ధముగా నున్నాడు.

ప్రసంగము అనంతరము క్రైస్తవులు కాగోరువారిని ఆహ్వానించాలి. నీ విశ్వాసాన్ని బహిర్గతం చేయడానికి యిదే తరుణము (మత్త 10:32; మార్కు 16:16; లూకా 13:3; యోహా 8:24; గలతి 3 : 26-27). క్రైస్తవుడగుట కొరకు నీకు యిదే ఆహ్వానమని వేదిక మీదనుండి ఆహ్వానించాలి. ఆహ్వాన గీతాన్ని వారిని ప్రోత్సహించే నిమిత్తము పాడాలి. మీరు ప్రభువుకు విధేయులు కాగోరిన యెడల మేము మీకు ఎల్లప్పుడు సహకరించగలము. పగలయినా రాత్రయినా (ఎప్పుడైనా) మీరు విధేయులు కాగోరుచున్న యెడల మీ కోరికను మాకు తెలియజేయండి.

నేటి క్రీస్తుసంఘము అపొస్తలులు బోధించిన ఆరాధించిన క్రమాన్ని, పరిపాలనను కలిగియుండి అవే పేర్లతో పిలువబడు చున్నది. ఒక మతశాఖగా కాక నూతన నిబంధన సంఘముగా నుండుటను కోరుకొందము.

— కోజో అక్వా బీస్య, ఆఫ్రికా.

---

## బైబిలునం దగుపడు సాత్వీకము

## ( Biblical Example of Meekness )

### మోషేయొక్క మాదిరి

సాత్వీకులైన ఇద్దరినిగూర్చి బైబిలు మనకు బోధించుచున్నది. "మోషే భూమిమీద నున్న వారందరిలో మిక్కిలి సాత్వీకుడు" (సంఖ్యా 12:3). మోషే గొప్ప మానవుడై నందునను దోషరహితుడై నందునను అందరికంటె సాత్వీకుడని యెంచబడెనా? కానే కాదు. మండు చున్న పొదలోనుండి దేవుడు మోషేను పిలిచినప్పుడతడు ఎన్నెన్నో సాకులు చెప్పాడు. అతని విషయమైన దేవుని సంకల్పాన్ని తప్పించుకో జూచాడు (నిర్గమ 3, 4 అధ్యా). అట్లయితే భూమిమీదనున్న వారం దరిలో మిక్కిలి సాత్వీకుడని అతడెట్లు పరిగణింపబడ్డాడు?

సాత్వీకము అను ఈ మాటను గ్రీకు చరిత్ర మూడు విధములుగ ఉపయోగించుచున్నది. వాటిని గమనిస్తు మోషేకు వర్తింప జేద్దాం.

మొదటిగా సాత్వీకుడు సరియైన సమయంలో కోపపడతాడు. మిగతా వేళలలో శాంతముగా యుంటాడు.

లక్షలాది ప్రజలను ఐగుప్తు బానిసత్వమునుండి విడిపించి నలబై సంవత్సరముల పర్యంతము అరణ్యముగుండా వారిని నడిపించే గొప్ప

బాధ్యత మోషేకు అప్పగింపబడింది. యిది అతి మిక్కిలి క్లిష్టసమయం. ఇశ్రాయేలీయులు ఎర్రసముద్రము దాటకముందే మరల ఐగుప్తుకు తిరిగిపోతే మంచిదనుకొన్నారు. మోషే కోపము తెచ్చుకొని తన నాయకత్వమును విసర్జించి ప్రజలను ఐగుప్తునకు తిరిగిపోనిచ్చియుండ వచ్చును (నిర్గమ 14). ప్రజలకొరకు దేవుడనేక గొప్ప కార్యములు చేసినను వారు మోషే మీదను, దేవుని మీదను తిరుగుబాటు చేసిరి. నిరుత్సాహమువలనను కోపము వలనను అట్టివారిని మానవులు విడిచిపెట్టి యుండేవారు. అయితే దేవుడు వారిని నాశనము చేయకుండు నిమిత్తము మోషే దేవునికి విజ్ఞాపన చేసాడు (నిర్గమ 32:7-14).

సాత్వీకము యొక్క రెండవ భావము - తన యజమాని స్వరానికి ప్రతిస్పందించునట్లు శిక్షణ ఇయ్యబడిన జంతువుయొక్క స్వభావము. మోషేను దేవుడు పిలిచినప్పుడు మొదట అతడు సాకులు చెప్పినను, తన మరణపర్యంతము దేవుని చిత్తానికి సంపూర్ణంగా లోబడుచునే వచ్చాడు. ఒకేఒక్క సందర్భములో అతడు తడబడ్డాడు (సంఖ్యా 29 : 8-13).

మోషేకు దేవుడు సమగ్ర నమూనాల నిచ్చేవాడు, దాన్ని అతడు సంపూర్తిగా అవలంబించేవాడు. మండుచున్న పొదదగ్గర దేవుని సమక్షానికి వచ్చిననాటి నుండియు అతడు దేవుని ఆజ్ఞలచొప్పున నడుచుకొనుటకు ఎంచుకొన్నాడు.

గర్వముతో నిండియున్న హృదయానికి వ్యతిరేక పదము సాత్వికము. యిది మనం గమనించుచున్న మూడవ భావము. మరల మోషేయొక్క జీవితం ఈ పదానికి నిర్వచనం. మండుచున్న పొదలో నుండి మాట్లాడుచు మోషేను ఫరో రాజునొద్దకు వెళ్ళుమని దేవుడు చెప్పినప్పుడు, ఆ పనికి తగినవాడను కానని అతడనుకొన్నాడు. నేనేపాటి వాడను? నన్ను పంపినవాడెవరని శంకింతురు, వారు నన్ను నమ్మరు,

నామాట వినరు, నేను మాటనేర్పరిని కాను, నోటిమాంద్యము, నాలుక మాంద్యము గలవాడనని మోషే అనేక సార్లు చెప్పాడు (నిర్గ 3 : 11, 13; 4:1, 10). మోషే యొక్క ఈ మాటలనుబట్టి తన బలహీనతలను ఎరిగినవాడని, తనకున్న దానికంటె ఎక్కువ శక్తి అవసరమని గ్రహించినవాడని అర్థమగుచున్నది. ఈ గుణం అతని జీవితకాలమంతా వ్యక్తమగుచునే యుండెను.

## క్రీస్తు యొక్క మాదిరి

నిజముగా మోషే సాత్వికుడే. అయితే క్రీస్తు యొక్క గొప్ప మాదిరి దగ్గర అతనిది ద్వితీయ స్థానమే. తనకున్న లక్షణాల నేకమైనను క్రీస్తు రెండే రెండు లక్షణములు గలవాడనని చెప్పుకొన్నాడు. వాటిలో ఒకటి సాత్వికము (మత్త 11 : 29). మనం పైన చూచు కొన్న మూడు భావాలను క్రీస్తు జీవితంలో వర్తింపజేయ వచ్చును.

కోపాన్ని ఆయన సమతులంగానే ప్రదర్శించాడు. పరిసయ్యులను ఆయన నిశితంగా ఎదుర్కొన్నాడు (మత్త 23). దేవాలయము లోని వ్యాపారస్థులను పారదోలాడు. అయితే వ్యభిచారంలో పట్టుబడిన స్త్రీ యెడల ఆయన జాలి చూపాడు (యోహాను 8 : 1-11). కోపానికి స్థానమున్నను క్రీస్తువలె దాన్ని జాగ్రత్తగా అదుపులో యుంచుకోవాలి. ప్రజలు తాము భక్తిపరుల మని చెప్పుకొనుచు భక్తిహీనులై యున్న సందర్భములలోనే ఆయన తన ఆగ్రహాన్ని ప్రదర్శించాడు.

విధేయత చూపు స్వభావము క్రీస్తు జీవితంలో మరింత గంభీరంగా వ్యక్తమవుచున్నది. పన్నెండు సంవత్సరాల ప్రాయములోనే "నేను నా తండ్రి పనులమీద నుండవలెనని" ఆయన చెప్పాడు (లూకా 2 : 49). "నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటయు,

ఆయనపని తుదముట్టించుటయు నాకు ఆహారమైయున్నది" యని ఆయన చెప్పాడు (యోహాను 4:34; 9 : 4).

దేవుని ఆజ్ఞానుసారంగా నడుచుకొనుచు ఆయన సిలువ యాత్రను సాగించాడు. గెత్సమనె వనంలో ఈగిన్నె నాయొద్ద నుండి తొలగించుమని ఆయన అడిగాడు (లూకా 22 : 42). మానవుల రక్షణ సిలువ ద్వారా గాక వేరేవిధంగా యుంటే, సాధ్యమైతే సిలువను తొలగించుమని ఆయన తండ్రిని వేడుకొన్నాడు. సిలువపై మరణించుటకు ఆయనకు ఇష్టము లేకున్నను, ఆయన దేవుని ఆజ్ఞలకు ఎంత కట్టుబడియున్నాడంటే, "నా చిత్తము కాదు నీ చిత్తమే సిద్ధించునుగాక" యని పలికాడు. మానవుని రక్షించు విధానము వేరేయేమియూ లేదు గనుక, నిష్కళంకమైన బలి అర్పించబడవలసి వచ్చెను.

సిలువపై వ్రేలాడుచున్న వేళలో ఆయన కిరువైపుల ఉన్న దొంగలలో ఒకడు, "నీవు క్రీస్తువుగదా! నిన్ను నీవే రక్షించుకొనుము, మమ్మును కూడ రక్షించుమన్నాడు". ఇతరులు "నీవు యూదుల రాజువైతే నిన్ను నీవే రక్షించుకొనుమని అపహసించారు" (లూకా 23 : 39, 37). మాటలతో రెచ్చగొట్టే ఈ ప్రజలకు తన నిజశక్తిని ప్రదర్శించుట అతి సులువైన పనియగును. అయితే ఆయన మరణమే మానవ రక్షణ శరణ్యమని ఆయన ఎరుగును. దేవుని చిత్తమునకు కట్టుబడియున్న ఆయన జీవితం మనకు బదులుగా అర్పించబడింది.

సాత్వికము యొక్క మూడవ భావాన్ని యేసు బోధించుటయే గాక తన జీవితంలో అవలంబించాడు. ముఖ్యుడై యుండగోరువాడు అందరికి దాసుడై యుండాలని ఆయన బోధించాడు (మార్కు 10:43). తాను పరిచర్య చేయుటకేగాని పరిచర్య చేయించుకొనుటకు రాలేదని చెప్పాడు (మార్కు 10 : 45). తన శిష్యుల పాదములు కడుగుట

ద్వారా తాను గర్విష్ఠుడను కానని యేసు నిరూపించాడు (యోహాను 13 : 5). ఆయన దేవుడై యుండియు దైవసమానుడై యుండియు మరణ మగునంతగా తన్ను తాను తగ్గించుకొన్నాడు. యిది సాత్వికము యొక్క అత్యున్నత ప్రదర్శన (ఫిలిప్పీ 2 : 6-8).

సాత్వికమునకు గొప్ప మాదిరి మోషే, యేసు ప్రభువు అంత కన్నా శ్రేష్టమైన మాదిరి. ఈ యిద్దరి జీవితాల్లోను కనబడే లక్షణాలను అలవరచు కొన్నవాడు దేవుని రాజ్యంలో గొప్పవాడే. "సాత్వికులు ధన్యులు, వారు భూలోకమును స్వతంత్రించు కొందురు" (మత్త 5 : 5).

— రోయ్ షార్ప్.

---

## కాకినాడ బిల్డింగు విరాళముల జాబితా

ఈ దిగువ నుదహరించిన సోదర సోదరీలు కాకినాడలో నిర్మించ బడుచున్న ఆలయము నిమిత్తమై జూలై నెలలో తమ ప్రేమపూర్వక విరాళము నిచ్చారు. వారందరికీ మా హృదయ పూర్వక వందనములు.

| | |
|---|---|
| శ్రీమతి రెడ్డి మెర్సీ సరోజిని, కూచింపూడి | 100-00 |
| D. జయరాజు, వేగివాడ | 25-00 |
| K. సుందరరావ్, నవిపేట, నిజామాబాద్ జిల్లా | 50-00 |
| P. బాలరాజు, చిలకలూరిపేట | 200-00 |
| Mrs. B. హీరాప్రజు, ఖరగ్‌పూర్ | 100-00 |
| గ్రేస్ లాండ్ క్రీస్తు సంఘము, R. సామ్యేలుగారి ద్వారా, అమలాపురం | 350-00 |
| S. జెకర్యా, వెర్సోవా, బొంబాయి | 100-00 |
| S. చిన్నయ్య, అంబారి, మహారాష్ట్ర | 100-00 |
| యెర్రగుడి క్రీస్తు సంఘము, కడపజిల్లా | 160-00 |
| లేళ్లప్రొద్దుటూరు క్రీస్తు సంఘము, కడపజిల్లా | 80-00 |

| | |
|---|---|
| D. B. బాలసుందరం, న్యూదిగువపట్నం, కడపజిల్లా | 60-00 |
| D. డేనియల్, విశాఖపట్నం | 50-00 |
| Mrs. & Mr. థామస్ J. గూటం, పాచిపెంట | 200-00 |
| K. హానోకు, విజయవాడ | 100-00 |
| K. నవరత్నరాజు, విజయవాడ | 100-00 |
| J. సాధుడేవిడ్, ఎండుగుంపాలెం | 100-00 |
| K. సూర్యారావ్, క్రీస్తుసంఘం, కొయ్యలగూడెం | 50-00 |
| N. అబ్రాహాము, హుట్టీ, కర్నాటక | 50-00 |
| G. K. ఈశ్వరలింగం, గంగంపాలెం | 25-00 |
| పుణ్యవంతుల వల్లిబాబు, సామర్లకోట | 15-00 |
| J. యేసుదాసు, పాల్వంచ | 50-00 |
| M. నిరంజనరావ్, ఉండ్రాజవరం | 340-00 |
| గన్ని రమణమ్మ, మూలపొలం | 100-00 |
| క్రీస్తుసంఘం, తూరంగిపేట, కాకినాడ-2 P. ఫిలేమోనుగారి ద్వారా | 300-00 |
| K. ప్రసాద్, క్రీస్తుసంఘం, లొల్ల | 200-00 |
| P. రాజారావ్, క్రీస్తుసంఘం, మేడపాడు | 50-00 |
| P. శ్రీనివాసరావ్, క్రీస్తుసంఘం, తాడేపల్లిగూడెం | 100-00 |
| K. బాలసుందరం, కదిరి, అనంతపురంజిల్లా | 50-00 |
| B. కుటుంబరావు, గాంధి క్రీస్తుసంఘం | 100-00 |
| K. కొర్నేలియస్, కోరుకొండ | 200-00 |
| K. జోసఫ్, పెడన, కృష్ణాజిల్లా | 500-00 |
| S. ఎబినేజరు, బెత్లెహేంపేట, పాలకొల్లు | 1275-00 |
| P. జాన్, గిద్దలూరు, ప్రకాశంజిల్లా | 1000-00 |
| M. పాల్‌రాజు, చీపురుపల్లి | 520-00 |
| M. జాన్ బాలసుందరంగారి ద్వారా, విజయవాడ | 120-00 |

| | |
|---|---|
| Y. అహరోను, క్రీస్తుసంఘం, తేటగుంట | 100-00 |
| T. చెంచన్న, నిజామాబాద్ | 50-00 |
| K. వీరారెడ్డి, పెదతుంబళం | 15-00 |
| నెహెమ్యా కూటం, కాకినాడ | 5000-00 |
| నలిని కూటం | 2000-00 |
| ఏండ్రు ప్రమోద్ కూటం | 1000-00 |
| పీటర్ ప్రీతమ్ కూటం | 1000-00 |
| జేమ్స్ ప్రశాంత్ కూటం | 1000-00 |

---

## ప్రార్థన సూత్రాలు

## ( Principles of Prayer )

మనలో అనేకులు ప్రార్థనకే సమయం దొరుకనట్లున్నాము. గాని యేసుప్రభువు తరుచు ప్రార్థిస్తూ యుండేవాడు (లూకా 6:12; యోహాను 11:41, 42; మత్తయి 6:9-13). శిష్యులు ప్రార్థించాలని యేసుప్రభువు బోధించాడు. వారికి ప్రార్థనను గూర్చి నేర్పించక ముందు అమూల్యమైన నాలుగు ప్రార్థన సూత్రాలను ఆయన వారికి బోధించాడు.

### నిష్కపట్యము (Sincerity)

"మీరు ప్రార్థన చేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు" (మత్త 6 : 5). మనుష్యులకు కనబడవలెనని గాక దేవునితో సంభాషించునప్పుడు నిష్కపట హృదయులమై యుండాలి. అంతకన్నా తక్కువైతే అది వేషధారణయే. తమ స్వనీతిని తాము చాటుకొనే సమస్యలో పరిసయ్యులు మునిగిపోయేరు (మత్త 6:1). అందువలనే ప్రభువు పరిసయ్యుడు సుంకరియొక్క ఉపమానాన్ని చెప్పారు (లూకా 18 : 10-14). పరిసయ్యుడు తనకు తానే ప్రార్థించుకొనుచుండెను. అతడు వేషధారి. మనుష్యులకు కనబడవలెనని ప్రార్థనలు చేయువారు పొందే ఫలము అదే. మనుష్యులు మాత్రమే వారి ప్రార్థనలు విందురు (మత్త 6:5). దేవుడంగీకరించే ప్రార్థన నిష్కపట్యముతో యుండాలి

## రహస్యము (Secrecy)

"నీవు ప్రార్థన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్లి తలుపు వేసి, రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థన చేయుము" (మత్తి 6:6). దేవుని సన్నిధానమునకు చేరునప్పుడు ఈ విధమైన నిష్కపట్యాన్ని ఎట్లు పొందగలము? "నీ గదిలోనికి వెళ్ళి తలుపు వేసి..." అని యేసు చెప్పాడు. మనం ఏకాంతములో దేవునితో నిష్కపట హృదయంతో మాట్లాడేకొలది బహిరంగముగా నిష్కపట ప్రార్థన చేయడం నేర్చుకొంటాము. ఏకాంత ప్రార్థనలో యున్నపుడే దేవుడు మన తండ్రియని, ఆయనపై మనం ఆధారపడియున్నామని గ్రహించగలము. "సాయంకాలమున ఇస్సాకు పొలములో ధ్యానింప వెళ్ళెను" (ఆది 24 : 63). "యేసు ప్రార్థనచేయుటకు ఏకాంతముగా కొండయెక్కిపోయి సాయంకాలమైనప్పుడు ఒంటరిగా ఉండెను" (మత్తి 14:23).

## క్లుప్తము (Simplicity)

"మీరు ప్రార్థన చేయునప్పుడు.. వ్యర్థమైన మాటలు వచింపవద్దు" (మత్తి 6:7). వేషధారణ వలన ప్రార్థన నిష్ప్రయోజనమైతే విస్తరించి మాట్లాడుటవలన ప్రార్థన నిరుపయోగమవును. "విస్తరించి మాటలాడుటవలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు. మీరు వారివలె ఉండకుడి" యని యేసు బోధించాడు. బైబిలులో తమ ప్రార్థన ఫలితమును పొందినవారు చేసినవి క్లుప్త ప్రార్థనలే (మత్తి 14:31, లూకా 18:13; 23:32, 46). దేవుని సహాయాదరణలు మనకు అత్యవసరమైనప్పుడు, రూపకాలంకారములతో, ఉత్కృష్ట భాషా శైలిలో ప్రార్థించము గాని మన అవసరాలను సూక్ష్మంగా, తీవ్రంగా దేవునికి తెలియజేస్తాము. యేసు తన శిష్యులకు నేర్పిన ప్రార్థన సూక్ష్మమైనది, అతి మనోహరమైనది. దానిలో ఇంచుమించు 37 మాటలు మాత్రమే యున్నవి. "నీవు దేవుని సన్నిధిని అనాలోచనగా పలుకుటకు నీ హృదయమును త్వరపడనియ్యక నీ నోటిని కాచుకొమ్ము... కావున నీ మాటలు కొద్దిగా ఉండవలెను" అని సొలొమోను చెప్పాడు (ప్రసంగి 5:2).

## నిర్భయము (Security)

"మీరు మీ తండ్రిని అడుగక మునుపే మీకు అక్కరగానున్న వేవో ఆయనకు తెలియును" (మత్త 6:8). దేవుని బిడ్డలు తమ తండ్రియైన దేవుని అడుగుటకు నిర్భయముగా యుండాలి. ఆయన వారి తండ్రి గనుక తమ ప్రార్థనల నాలకిస్తాడనే నమ్మకము వారికుండాలి. ఏలయనగా మనము అడుగు వాటన్నిటికంటెను, ఊహించు వాటన్నిటికంటెను ఆయన అత్యధికముగా దయచేయగల దేవుడు (ఎఫెసీ 3:20). మనము విసుగక నిత్యము ప్రార్థనచేయాలని ఆయన అందుకే నేర్పించాడు (లూకా 18 : 1). మరియు ఎడతెగక నిత్యము ప్రార్థించాలి (1 థెస్స 5:17). అందువలన ఆయన బిడ్డలమై ప్రార్థించుటకు మనము సంకల్పించాలి (దానియేలు 6 : 10). ప్రత్యేకంగా ప్రార్థించాలి (యోహాను 17), ఎడతెగక ప్రార్థించాలి (అపొ.కా. 10:9). మనం అట్లు చేయునప్పుడు మరింత భద్రతగలవారమై ప్రార్థింతుము. ★

---

Regd. No. H/KD—45/KD.R.O.

*From*
**SATYA WAKKU**
P.O. Box. 80
KAKINADA-533 001

No. ..............................

To ..............................

..............................

..............................

..............................